క్లుప్తంగా

మృతుడి కుటుంబానికి పరామర్శ


మృతదేహానికి నివాళులర్పిస్తున్న సంకినేని వెంకటేశ్వర్‌రావు

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన బైరెడ్డి మట్టారెడ్డి (70) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందాడు. దీంతో అతడి మృతదేహాన్ని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు శనివారం సందర్శించి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో పార్టీ మండల అధ్యక్షుడు పోకల రాములు, చెన్ను రమణారెడ్డి, బైరెడ్డి సంజీవరెడ్డి, రాంరెడ్డి, ఎరెడ్ల శ్రీనివాస్‌రెడ్డి, బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, షేక్ లతీఫ్, మధుసూదన్‌రెడ్డి, బోడ సతీష్, బొల్లం కనకయ్య, గురిజాల సైదులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత


ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

నాగారం : నాగారం మండల కేంద్రానికి చెందిన చిప్పలపల్లి సైదులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ కడియం ఇందిరాపరమేశ్వర్ శనివారం మృతుడి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, 1 క్వింటా బియ్యం, రూ.5,000 ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో చిప్పలపల్లి సోమయ్య, చిప్పలపల్లి రాములు, చిప్పలపల్లి చిరంజీవి, మల్లేష్, ఉపేందర్, సోమయ్య, మధు, శివ తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ పోటీలు ప్రారంభం

పెన్‌పహాడ్ : క్రీడలతో మానసికోల్లాసం పెంపొందుతుందని మండల బీఆర్‌ఎస్ నాయకుడు కొండేటి సుధాకర్ అన్నారు. శనివారం మహ్మదాపురంలో గుండు వెంకన్న జ్ఞాపకార్థం జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు కొండేటి పవన్, భూక్య సందీప్‌రాథోడ్, సముద్రాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

అర్వపల్లి : మండల పరిధిలోని కాసర్లపహాడ్‌లో జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ శనివారం కబడ్డీ పోటీలను ప్రారంభించారు. పర్సాయపల్లి గ్రామంలో సర్పంచ్ పుప్పాల శేఖర్ కబడ్డీ, రసాకసి పోటీలను ప్రారంభించారు.

పీఏసీఎస్ చైర్మన్‌పై కేసు నమోదు చేయాలి


ఆత్మకూరులో ర్యాలీ నిర్వహిస్తున్న అఖిలపక్ష నాయకులు

ఆత్మకూర్ (ఎస్) : పీఏసీఎస్ చైర్మన్‌గా పదవిలో ఉండి అఖిలపక్ష నాయకులపై దాడి చేసిన కొణతం సత్యనారాయణరెడ్డిపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని అఖిలపక్ష నాయకులు శనివారం డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మండల కేంద్రంలోని బస్టాండు నుంచి పోలీస్ స్టేషన్ వరకూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అధికార పార్టీని అడ్డం పెట్టుకొని పీఏసీఎస్ చైర్మన్ గుండాగిరి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించి క్రషర్ నిర్వహించడంతో పాటు గుట్టపై ఇష్టానుసారంగా బ్లాస్టింగ్ చేస్తుండటంతో రైతుల వ్యవసాయ బోర్లు దెబ్బతింటున్నాయని తెలిపారు. ఈ విషయమై పత్రికా ముఖంగా సమస్యలు చెప్పుకుంటుంటే దాడులు చేయడం అప్రజాస్వామికమని అన్నారు. వెంటనే కొణతం సత్యనారాయణరెడ్డితో పాటు అతడి అనుచరులపైనా కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. పెద్ద గుట్టపై బ్లాస్టింగ్ నిలిపివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు కందాళ వెంకటరెడ్డి, పందిరి రాంరెడ్డి, న్యూ డెమోక్రసీ డివిజన్ నాయకులు కె.సైదులు, డేగల వెంకటకృష్ణ, బీజేపీ జిల్లా నాయకులు సంద్యాల సైదులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, పోరెండ్ల దశరథ, వీరారెడ్డి, తంగెళ్ల సైదిరెడ్డి, కరుణాకర్ పాల్గొన్నారు.

భోజనశాల నిర్మాణానికి విరాళం

నడిగూడెం : మండల కేంద్రంలోని శ్రీ షిర్డీ సాయి మందిరంలో భోజనశాల నిర్మించేందుకు నడిగూడేనికి చెందిన పసుపులేటి అనసూర్యమ్మ జ్ఞాపకార్థంగా ఆమె భర్త, రిటైర్డు ప్రధానోపాధ్యాయుడు పసుపులేటి భిక్షం రూ.లక్ష, అలాగే పసుపులేటి పద్మావతి జ్ఞాపకార్థంగా ఆమె భర్త పసుపులేటి శ్రీనివాస్ రూ.లక్ష విరాళాన్ని శనివారం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అలయ కమిటీ అధ్యక్షుడు మండవ వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి అనంతుల కృష్ణయ్య, కోశాధికారి బుస్సా మహేష్, ఆలయ అర్చకులు రాజశేఖర్ శర్మ పాల్గొన్నారు.

వాడవాడలా 'భోగి' సంబరాలు

సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లోని గ్రామాల్లో శనివారం భోగి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు ఇళ్ల ఎదుట ముగ్గులు వేశారు. చిన్నారులు గాలి పటాలతో సందడి చేశారు. చిన్నారులకు భోగి పండ్లు పోశారు. దేవాలయాల్లో పూజలు నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్


అర్వపల్లిలో ముగ్గు వేస్తున్న మహిళ


సూర్యాపేటలో భోగి వేడుకల్లో పాల్గొన్న మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి


పేటలోని 7వ వార్డులో వేడుకల్లో పాల్గొన్న మంత్రి, మున్సిపల్ చైర్ పర్సన్


నూతనకల్‌లో ముగ్గులు వేస్తున్న ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి


తుంగతుర్తి : కొత్తగూడెంలో ముగ్గులు వేస్తున్న చిన్నారులు


మద్దిరాల : కుక్కడంలో భోగి మంటలు వేస్తున్న గ్రామస్తులు


చివ్వెంల : ఐలాపురంలో భోగి మంటలు వేస్తున్న గ్రామస్తులు


తిరుమలగిరిలో గంగిరెద్దుకు భిక్ష వేస్తున్న యువకుడు


నాగారం : పేరబోయినగూడెంలో భోగి మంటలు..


పెన్‌పహాడ్ : అనిరెడ్డిగూడెంలో..


నూతనకల్‌లో..

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా రామ్మూర్తి


రామ్మూర్తి

ఆత్మకూర్ (ఎస్) : హైదరాబాద్ ప్రథమ మేయర్ కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ సేవా సమితి ముదిరాజ్‌ల రాజ్యం నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా మండల పరి ధిలోని తుమ్మలపెన్‌పహాడ్ గ్రామానికి చెందిన నాయిని రామ్మూర్తి ముదిరాజ్ నియమితులయ్యారు. శనివారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ముదిరాజ్‌ల రాజ్యం రాష్ట్ర అధ్యక్షుడు పిట్లం నగేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోడేటి సత్యంలు తనకు నియోజకవర్గ ఇన్‌చార్జిగా శుక్రవారం నియామకపత్రం అందజేశారని తెలిపారు.

ఆలయంలో అన్నదానం


అన్నదానం చేస్తున్న మల్లికార్జున్ దంపతులు

భానుపురి : పట్టణంలోని శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో శివదీక్షాపరులకు శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకుముందు బత్తుల మల్లికార్జున్ స్వాతి దంపతుల ఆధ్వర్యంలో రుద్రాభిషేకం, జ్యోతిర్లింగ పడి మహోత్సవం చేపట్టారు. ఈ సందర్భంగా గురుస్వామి కోన ఎల్లయ్య, ఎర్రనాగుల వీరయ్య మాట్లాడారు. అన్ని మాలధారణ స్వాములకు మహాశివరాత్రి వరకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి గొట్టిముక్కుల శ్రీనివాస్‌రెడ్డి, పాలవెల్లి చంద్రయ్యస్వామి, రాజేష్, వెంకన్న, శ్రీను, చేతన్, రాజేష్, ఉపేందర్, వెంకటక్క, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ

మఠంపల్లి : మండలంలోని కొత్తతండా, మట్టపల్లి, లాలితండాల్లో నూతన సంవత్సర క్యాలెండర్లను శనివారం ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్ దాసరి విజయలక్ష్మివెంకటరమణ, ఎంపీటీసీ లక్ష్మీభరత్‌నాయక్, మాజీ ఎంపీటీసీ వీనానాయక్, బాలునాయక్, అయ్యప్ప, రంగానాయక్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ సభను విజయవంతం చేయాలి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్

తుంగతుర్తి : ఖమ్మంలో ఈ నెల 18న జరిగే బీఆర్‌ఎస్ బహిరంగ సభను విజయవంతం చేయాలని రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నియోజకవర్గ స్థాయి ముఖ్యకార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఖమ్మంలో జరిగే బహిరంగ సభకు నియోజకవర్గం నుంచి 25వేల మందిని సమీకరించాలని కార్యకర్తలకు సూచించారు. ఈ సభకు వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, జాతీయ నాయకులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు గుజ్జ యుగేందర్‌రావు, రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్‌ఏ రజాక్, ఎంపీపీ గుండగాని కవితరాములుగౌడ్, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, వైస్‌ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, ఎంపీటీసీ చెరకు సృజనపరమేష్, సంకెపల్లి రఘునందర్‌రెడ్డి, సోమేష్‌గౌడ్, ఉప్పలయ్య, పులుసు యాదగిరి, కటకం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. శనివారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో సర్పంచ్ అబ్బగాని పద్మసత్యనారాయణ బీఆర్‌ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. సంక్షేమ పథకాలకు ప్రజలు ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో సర్పంచ్‌తో పాటు యాకయ్య, శైలజకిరణ్, వెంకన్న, సర్వయ్య, యాదయ్య, పరశురాములు, సాగర్, అంజయ్య, గణేష్, ఉప్పలయ్య తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగేందర్‌రావు, ఎస్‌ఏ రజాక్, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, ఎంపీటీసీ వీరస్వామి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, వైస్‌ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం, గుండగాని రాములు, పులుసు యాదగిరి, వెంకన్న, శ్రీనివాస్, నాగయ్య, హరీష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగుపై అవగాహన


జాజిరెడ్డిగూడెంలో ప్రచారం చేస్తున్న గ్రామపంచాయతీ కార్యదర్శి, ప్రజాప్రతినిధులు

నూతనకల్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ తీగల కరుణశ్రీగిరిధర్‌రెడ్డి, మండల వైద్యాధికారి అశ్రిత కోరారు. శనివారం మండల కేంద్రంలో కంటి వెలుగుపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ నెల 18 నుంచి కంటి వెలుగు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుండాల మంజుల, వార్డు సభ్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగుపై ప్రచారం

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈ నెల 18 నుంచి జరిగే కంటి వెలుగు కార్యక్రమం విజయవంతానికై శనివారం గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుంభం ఉషారాణినాగరాజు మాట్లాడారు. ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కంటి సమస్యలు ఉన్నవారికి ఉచితంగా అద్దాలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నెహ్రూ, సిబ్బంది బోయపల్లి వీరయ్య, కుంభం రామ్మూర్తి పాల్గొన్నారు.

కనులపండువగా గోదాదేవి కల్యాణం


సూర్యాపేటలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి దంపతులు


పేటలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

సూర్యాపేట : జిల్లాకేంద్రంలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల ముగింపు సందర్భంగా ఏటా నిర్వహించే శ్రీగోదాదేవి శ్రీనివాసుల కల్యాణోత్సవం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. దేవాలయంలోని ఉద్యానవన క్షేత్రంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంలో ఉత్సవమూర్తులకు దేవాలయ ప్రధాన అర్చకుడు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు సంప్రదాయబద్ధంగా ఈ తంతును చేపట్టారు. ఈ కల్యాణానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి కుటుంబ సమేతంగా వచ్చి స్వామిఅమ్మవార్లకు పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. కల్యాణోత్సవాలను చూసేందుకు పట్టణ ప్రజలు వేలాదిగా తరలివచ్చారు. ఈ వేడుకల్లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు కొప్పుల వేణారెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, బీఆర్‌ఎస్ నాయకుడు మొరిశెట్టి శ్రీనివాస్, అర్చకులు శ్రీహరిఆచార్యులు, సంకర్షణచార్యులు తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా జాజిరెడ్డిగూడెంలోని శ్రీయోగానందలక్ష్మీనర్సింహస్వామి ఆలయం, కొమ్మాలలోని వేణుగోపాలస్వామి ఆలయాల్లో శనివారం గోదాదేవి కల్యాణోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో అర్చకులు అర్వపల్లి రాంబాబుఅయ్యంగార్, యోగానంద్, పవన్‌కుమార్, రామానుజాచార్యులు, దరూరి జగన్నాథచార్యులు, సాయిరాం పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : ధనుర్మాస ఉత్సవాల ముగింపు సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీచెన్నకేశవస్వామి ఆలయంలో శ్రీభూగోదాదేవి సమేత చెన్నకేశవస్వామి కల్యాణాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కల్యాణోత్సవానికి గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అర్చకులు శ్రీనివాసాచార్యులు, వెంకటరంగాచార్యులు, రమాకాంత్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీగోదాదేవి రంగనాథస్వామి కల్యాణం

తిరుమలగిరి : తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని కొండపై నెలకొన్న వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం శ్రీ గోదాదేవి రంగనాథ స్వామి కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.

తుంగతుర్తి : మండల కేంద్రంలోని శ్రీపట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా గోదాదేవి, రంగనాథస్వామి కల్యాణాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ముత్యాల వెంకన్న, అర్చకులు శేషశర్మ, రామచార్యులు పాల్గొన్నారు.


తిరుమలగిరిలో గోదాదేవి కల్యాణంలో పాల్గొన్న భక్తులు


తుంగతుర్తిలో ..


అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలోని శ్రీయోగానందలక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో..


అర్వపల్లి : కొమ్మాల వేణుగోపాలస్వామి ఆలయంలో కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు


ఆత్మకూరు : శ్రీచెన్నకేశవస్వామి ఆలయంలో..

ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు

దురాజ్‌పల్లి : ముగ్గులు సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీక అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం స్మారకార్థం సీపీఎం టూటౌన్ కమిటీ ఆధ్వర్యంలో సీపీఎం జిల్లా కార్యాలయం ఎదుట శనివారం సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన వారికి సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కోట గోపి అధ్యక్షతన బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మేకనబోయిన సైదమ్మ, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొప్పుల రజిత, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎలుగూరి గోవిందు, నరసయ్య, సీఐటీయూ టౌన్ కన్వీనర్ మామిడి సుందరయ్య పాల్గొన్నారు.

అర్వపల్లి : సంస్కృతీ, సంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎంపీపీ మన్నె రేణుకాలక్ష్మీనర్సయ్యయాదవ్ కోరారు. శనివారం కుంచమర్తిలో మన గ్రోమోర్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్ ఉగ్గం ఉపేంద్రలింగరాజు, ఎంపీటీసీ బొడ్డు భద్రమ్మరామలింగయ్య, మన గ్రోమోర్ మేనేజర్ ఎ. కృష్ణ, వీఓఏ సుజాత, కబడ్డీ క్రీడల నిర్వాహకులు లతీష్, దబ్బేటి నరేష్, లక్ష్మణ్, లింగరాజు, గణేష్, రాము పాల్గొన్నారు.


మద్దిరాల : చందుపట్లలో బహుమతులు అందజేస్తున్న సర్పంచ్ కస్తూరి రాణి శ్రీనివాస్‌రెడ్డి

తిరుమలగిరి : సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో మహిళలకు శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు కౌన్సిలర్ చాగంటి అనసూయరాములు, తదితరులు పాల్గొన్నారు.

అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

మద్దిరాల : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని చందుపట్ల గ్రామంలో అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో యాస స్మృతి సౌజన్యంతో శనివారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి సర్పంచ్ కస్తూరిరాణి శ్రీనివాస్‌రెడ్డి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అక్షర ఫౌండేషన్ చైర్మన్ యాస రాంకుమార్‌రెడ్డి, బోడగం సతీష్, దువ్వ లింగన్న, కోమటిరెడ్డి అమల, యాస శృతి, ఉమ, గ్రామస్తులు పాల్గొన్నారు.

నాగారం : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మాచిరెడ్డిపల్లిలో మనగ్రోమోర్, గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో శనివారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పసుపులేటి ప్రేమలతవెంకట్‌రెడ్డి, సూర్యాపేట, తిరుమలగిరి మనగ్రోమోర్ మార్కెటింగ్ మేనేజర్లు తిరుపతిరెడ్డి, నాగయ్య, నరేష్, రైతులు వేసురెడ్డి, లింగమల్లు, యాదగిరి, మహిళలు పాల్గొన్నారు.

నూతనకల్ : సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తీగల కరుణశ్రీగిరిధర్‌రెడ్డి, ఉపసర్పంచ్ గుండాల మంజుల, వార్డు మెంబర్లు ఎస్‌కే. రజాక్, అనిత, అశ్విని, బొడ్డుపల్లి అంజయ్య, యాస ముత్తారెడ్డి, సామ ఉపేందర్‌రెడ్డి, పజురుల్లా తదితరులు పాల్గొన్నారు.

చివ్వెంల : మండల కేంద్రంలో శనివారం జేజేఆర్ యూత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిభకనబర్చిన మహిళలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు జూలకంటి జీవన్‌రెడ్డి, జెడ్పీటీసీ సంజీవ్‌నాయక్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు జూలకంటి సుధాకర్‌రెడ్డి, సర్పంచ్‌లు బాణోతు బీకారి, భద్రునాయక్, ఎంపీటీసీ ధరావత్ సుశీల తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం


సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

చివ్వెంల : మండల పరిధిలోని గుంపుల తిరుమలగిరి గ్రామానికి చెందిన 1997–98 పదో తరగతి పూర్వ విద్యార్థులు శనివారం దురాజ్‌పల్లి శ్రీ లింగమంతుల స్వామి ఆలయ ప్రాంగణంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిట్టా రాంరెడ్డి, శైలజ, రామకృష్ణ, లింగారెడ్డి, ఉపేందర్, సురేందర్, లింగరాజు, భిక్షపతి, జెన్నయ్య, మోహన్‌బాబు, కృష్ణ, సావిత్రి, రవి, ప్రసాద్, వెంకటేశ్వర్లు, వీరాచారి, వెంకటరమణ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఆహార సబ్సిడీ ఎత్తేసేందుకు కుట్ర

మోతె : ఆహార సబ్సిడీ పథకాన్ని ఎత్తేసేందుకు మోదీ ప్రభుత్వం కుట్ర పన్నుతోందని, అలా చేస్తే బీజేపీకి పతనం తప్పదని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మట్టిపెల్లి సైదులు అన్నారు. శనివారం రావిపహాడ్ గ్రామంలో నిర్వహించిన సీపీఎం గ్రామ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. మోదీ తప్పుడు విధానాలతో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో జనవరి 26న దేశ వ్యాప్తంగా జరిగే ట్రాక్టర్ ర్యాలీలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం గ్రామశాఖ కార్యదర్శి కుంచం గోపి, కార్యకర్తలు పాల్గొన్నారు.